www.ninadam.co.in

నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 31-5-2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08

రిజిస్ట్రేషన్ కోసం వెళితే....

లంచం అడుగుతున్నారు

- రెవెన్యూ కార్యాలయం ఎదుట రైతుల నిరసన
- స్లాట్ బుక్ చేసిన రిజిస్ట్రేషన్ చేయని ఎమ్మార్వో
- డాక్యుమెంట్లో సరిగ్గా లేవంటూ కార్యాలయం చుట్టూ తిప్పిస్తున్న వైనం
- ఆర్డీవో దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మార్వో పట్టించుకోవటం లేదంటూ రైతుల నిరసన
- ఎట్టకేలకు దిగివచ్చి రైతులకు రిజిస్ట్రేషన్ చేసిన అధికారులు
- నిరాధారమైన ఆరోపణలు : అనంతగిరి ఎమ్మార్వో రవికుమార్

కోదాడ, మే 30 (నినాదం న్యూస్): స్లాట్ బుక్ చేసుకున్న 24 గంటలలోపు రిజిస్ట్రేషన్లు చేయాల్సి ఉండగా అలా చేయకుండా కార్యాలయం చుట్టూ తిప్పించు కుంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ అనంతగిరి మండలం ఆవేదన వ్యక్తం చేస్తూ అనంతగిరి మండలం రెవెన్యూ కార్యాలయం ఆవరణలో రైతులు గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అనంతగిరి గ్రామానికి కి చెందిన రైతు సైదులు, శాంతినగర్ గ్రామానికి చెందిన రైతు పిచ్చమ్మ మాట్లాడుతూ... మండలంలోని శాంతినగర్, త్రిపురవరం, అనంతగిరి మండల కేంద్రానికి చెందిన పలువురు రైతులు ధరణిలో ఉన్న భూమిని స్లాట్ బుక్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేయాలని ఎమ్మార్వో వద్దకు వెళ్ళగా మీరు నోటరీ తీసుకురావాలని, ఆర్ఐ రిపోర్టు కావాలంటూ, పేచిలు పెడుతూ కార్యాలయం చుట్టూ గత మూడు రోజులుగా తిప్పిస్తున్నాడని వారు వాపోయారు. స్లాట్ బుక్ చేసుకున్న 24 గంటల లోపు రిజిస్ట్రేషన్ చేయాలని నిబంధన ఉన్నప్పటికీ ఆ నిబంధనను తుంగలో తొక్కి ఒక్కొక్క స్లాట్‌కు 10వేల రూపాయలు లంచంగా అడుగుతున్నారని సదరు రైతులు బహిరంగంగానే చెప్పడం గమనార్హం. ఎమ్మార్వో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఇదే విషయమై తనపై అధికారి ఆర్డీవో దృష్టికి తీసుకువెళ్లిన,ఆర్డీవో సైతం సదరు ఎమ్మార్వో పై ఆగ్రహం వ్యక్తం చేసి వెంటనే రైతులకు రిజిస్ట్రేషన్ చేయాలని ఆదేశాలు ఇచ్చిన ఆదేశాలను బేఖాతలు చేస్తున్నారని వారి ఆరోపించారు. పైగా ఆర్డీవోకి నాపై ఫిర్యాదు చేస్తారా మీరు కలెక్టర్ వద్దకు వెళ్లిన సీఎం వద్దకు వెళ్లిన నేను ఇక్కడ ఏం చెప్పానో అదే జరుగుతుందని చెబుతూ రైతుల పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. దీంతో విసుగు చెందే నిరసన కార్యక్రమం చేపట్టినట్లుగా వారు తెలిపారు. సుమారు రెండు గంటల పాటు నిరసన కార్యక్రమం చేపట్టిన అనంతరం కార్యాలయంలోని అధికారులు బయటికి వచ్చి సదరు రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.

రైతులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదు : అనంతగిరి మండలం సిపిఐ పార్టీ కార్యదర్శి బద్దం, కృష్ణ రెడ్డి

ఇదే విషయమై మండల సిపిఐ పార్టీ కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి మాట్లాడుతూ.... రైతులను ఈ విధంగా ఇబ్బందులకు గురిచేయడం సరికాద న్నారు. స్లాట్ బుక్ చేసుకుని తల్లిదండ్రుల పేరు మీద ఉన్న ఆస్తులను కొడుకులకు మార్చుకోవాలంటే, ఇన్ని రకాల అభ్యంతరాలు తెలపడం రైతులను ఇబ్బందులకు గురి చేయటం, సదరు ఎమ్మార్వో కి అనుకూలంగా ఉన్న వారి స్లాట్ లో వెంటనే బుక్ చేయడం, అనుకూలంగా లేని వారి స్లాట్లను నిలిపివేయడం సరైన విధానం కాదన్నారు. తల్లిదండ్రుల పేరు మీద ఉన్న ఆస్తులను కొడుకుల పేరు మీదకే మార్చడానికి ఎమ్మార్వో తీవ్ర అభ్యంతరం పెట్టడంపై, రైతులకు మద్దతు తెలుపుతూ సిపిఐ పార్టీ తరఫున నిరసన కార్యక్రమంలో పాల్గొన్నట్లుగా తెలిపారు.

నిరాధారమైన ఆరోపణలు : అనంతగిరి ఎమ్మార్వో రవికుమార్

స్లాట్ బుక్ చేసుకున్న రైతుల నుండి డబ్బులు అడిగాననే ఆరోపణలు అవాస్తవం. రైతుల నుండి డబ్బులు తీసుకున్నట్లుగా నిరూపిస్తే నా ఉద్యోగానికి రాజీనామా చేస్తా. కావాలని నాపై ఆరోపణలు చేయడం సరికాదు. స్లాట్ బుక్ చేసుకునే తదనంతరం విచారణ చేసి వెంటనే రిజిస్ట్రేషన్ చేస్తున్నం. రైతులకు పూర్తిస్థాయిలో డాక్యుమెంట్లు ఇచ్చేందుకే సిబ్బంది మేము కృషి చేస్తున్నాం. ఎటువంటి తప్పిదాలు లేకుండా రైతులకు పూర్తిస్థాయిలో సేవలను అందిస్తున్నాం.

విత్తన దుకాణాల తనిఖీ...!

మునగాల,మే 30 (నినాదం న్యూస్): మునగాల మండల కేంద్రంలోని విత్తనాల దుకాణం లలో వ్యవసాయ శాఖ, పోలీసుల ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. విత్తనాల దుకాణాలకు సంబంధించిన లైసెన్స్, సరైన పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ... రైతులు లైసెన్స్ పొందిన దుకాణాల నుండే విత్తనాలను కొనుగోలు చేయాలని విత్తన రకం, సంబంధిత బిల్లును తీసుకొని బిల్లులను పంటకాలం పూర్తి అయ్యేవరకు జాగ్రత్తగా భద్రపరచాలన్నారు.విత్తనాల దుకాణం నుండి విత్తనాలు కొనుగోలు చేసి మ్నెలక శాతంలో ఇబ్బంది ఉంటే పంట విత్తిన ఏడు రోజుల్లోనే వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయాలన్నారు.వానకాలం సీజన్‌లో రైతులకు విక్రయించడానికి తీసుకువచ్చిన విత్తనాలు, ఎరువులను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని షాపుల నిర్వాహకులకు సూచించారు. ప్యాకింగ్ తీసిన విత్తనాలు, గడువు ముగిసిన విత్తనాలను విక్రయించవద్దన్నారు. నాసిరకం విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తనిఖీ చేసిన వారిలో వ్యవసాయ శాఖ సిబ్బంది, మునగాల ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు తరలిస్తే నిరాహార దీక్ష చేస్తా...!

అంబేద్కర్ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చునూరి కర్ణాకర్

భీమదేవరపల్లి మే30 (నినాదం న్యూస్): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని సబ్ రిజిస్ట్రార్ ఆఫీసును వ్యక్తిగత కక్షసాధింపు కోసం అనవసర రాద్ధాంతం చేస్తే ఊరుకోబోమని తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చునూరి కరుణాకర్ హెచ్చరించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా భీమదేవరపల్లి తాలూకా ఏర్పడినప్పటి నుండి కొనసాగుతున్న సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో నాలుగు మండలాలకు సేవలు అందుతున్నాయన్నారు. ఐదారుగురు వ్యక్తులు ఆఫీస్ వద్ద డాక్యుమెంట్లు తయారు చేసే రైటర్ల నుండి డబ్బులు వసూలుకు ప్రయత్నం చేస్తే వారు ఇవ్వనందుకు ఆఫీసునే ఇక్కడనుండి లేకుండా చేస్తాననడం విడ్డూరంగా ఉందన్నారు. ఒక మహిళ సీనియర్ సబ్ రిజిస్ట్రార్ పైన ఇష్టం వచ్చినట్లు దుష్ప్రచారం చేయడం తగదన్నారు. వారి ఆగడాలకు తట్టుకోలేక ఆ మహిళా అధికారి దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడం జరిగిందన్నారు. వ్యక్తులను టార్గెట్ చేసి ప్రజోపకరమైన ఆఫీసులపై అనవసర ఆరోపణలు చేయవద్దని హితవు పలికారు. సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసును తరలించే ప్రయత్నం చేస్తే నిరాహార దీక్షలు చేపడుతామని హెచ్చరించారు. మండల కేంద్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసుకు శంకుస్థాపన చేశారన్నారు. ఏండ్లు గడిచిన భవనం పిల్లర్ల దశలోనే నిలిచిపోయిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్, స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులు చొరవ తీసుకుని నిలిచిపోయిన సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం పూర్తి చేయాలని విజ్ఞప్తి చేసారు.

ఇందిరా వృద్ధ అనాథ శరణాలయంలో అన్నదానం

మునగాల,మే30 (నినాదం న్యూస్): మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో ఉన్న ఇందిరా వృద్ధ అనాథ శరణాలయంలో పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాత నారపరాజు నరసింగరావు,ఉమామహేశ్వరి సహకారంతో బుధవారం అన్నదానంతో పాటు పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పందిరి ఫౌండేషన్ చైర్మన్, కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి మాట్లాడుతూ....అన్ని దానాల్లోకి అన్నదానం శ్రేష్టమైనదని ప్రతి ఒక్కరూ తమకు చేతనైనంత వరకు అన్నదానం చేయాలని విజ్ఞప్తి చేశారు. మనం ఇతరులకు సాయం చేస్తే దేవుడు ఏదో రూపంలో మనకు సాయం చేస్తాడని,ప్రతి ఒక్కరు సేవాభావాన్ని అలవర్చుకున్నప్పుడే సమాజంలో మంచి, చెడులతో పాటు స్ఫూర్తిదాయకానికి కూడా గుర్తింపు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పందిరి ఫౌండేషన్ సెక్రెటరీ ఇమ్మడి సతీష్ బాబు,గౌరవ సలహాదారు యస్ యస్ రావు,ఫౌండేషన్ సభ్యులు పనస నాగేశ్వర రావు, నర్రా ఇంద్రశేఖర్ రెడ్డి, నర్రా శ్రీపాల్ రెడ్డి,రామకృష్ణ,నాగరాజు, భవ్య,సత్య సాయి సేవాసమితి సేవాదళ్ సభ్యుడు ఎర్రపాటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు .

మునగాలలో ఘనంగా సీఐటీయూ 55వ ఆవిర్భావ దినోత్సవం

మునగాల,మే30 (నినాదం న్యూస్): మునగాల మండల కేంద్రంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సిఐటియు 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం సిఐటియు జెండాను ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడుతూ.... కార్మిక హక్కుల కొరకు నిరంతరం పోరాటాలు చేస్తూ వారి సమస్యలు పరిష్కారం కోసం పనిచేస్తున్న సంఘం సిఐటియు అని... ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేట్ విధానాలకు వ్యతిరేకంగా,లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కార్మికులకు నష్టం చేసే విధానాలను అమలు చేయొద్దని... కార్మికుల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న సంఘం సిఐటియు అని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ రంగాల కార్మిక నాయకులు, హమాలీ యూనియన్ జిల్లా నాయకులు మైసయ్య గౌడ్, జానయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు నాగేంద్రబాబు, నాగరాజు, కోల ఆంజనేయులు, గ్రామపంచాయతీ జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గురవమ్మ,రేణుక,ఉదయము, వెంకటరత్నం, శ్రీను, మోహన్, మత్తయ్య,అంజి, సైదులు, బిక్ష%శీ%,రవి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తోట ముత్యాలమ్మ గుడిలో ప్రత్యేక పూజలు

హాజరైన మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత

అల్వాల్ మే 30 (నినాదం న్యూస్) మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించాలని కోరుకుంటూ అల్వాల్ తోట ముత్యాలమ్మ తల్లి ఆలయంలో అల్వాల్ సొసైటీ మాజీ చైర్మన్ తోట దశ్మంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి వెయ్యి నూట పదహారు కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి హాజరయ్యారు. తన గెలుపు కోసం అమ్మవారి ఆశీస్సులు తీసుకోవాలని అల్వాన్ని సందర్శించినట్లు సునీత మహేందర్ రెడ్డి తెలిపారు. అమ్మ వారి ఆశీస్సులతో తనకు విజయం చేకూరుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోజిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, నరసింహారెడ్డి, సుదర్శన్ రెడ్డి, కిషన్ పటేల్, శ్రీనివాస్ రెడ్డి, జీడి నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుడి మరణానికి అధికారుల నిర్లక్ష్యమే కారణం

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 30 (నినాదం న్యూస్) గోదావరిఖని ఆర్ జి11గనిలో జరిగిన ప్రమాదంలో కార్మికుడి మరణానికి సింగరేణి అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని టి ఎన్ టి యు సి యూనియన్ ప్రధాన కార్యదర్శి మణిరాం సింగ్ ఆరోపించారు.గురువారం ఆయన మాట్లాడుతు గని ప్రమాదంలో ఎల్ హెచ్ డి ఆపరేటర్ ఇజ్జగిరి ప్రతాప్ మరణంపై న్యాయ విచారణ చేయించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గని ప్రమాదాలలో ఎంతోమంది కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నప్పటికీ సింగరేణి యజమాన్యానికి ఉత్పత్తిపై ఉన్న ప్రేమ రక్షణపై లేదని గనిలో జరిగిన ప్రమాదానికి సేఫ్టీ జిఎం ను వెంటనే సస్పెండ్ చేసి,తరచు ప్రమాదాలు జరగకుండా డిజిఎంఎస్ తో న్యాయ విచారణ చేయించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అంతేకాకుండా మృతుడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆయన కుటుంబానికి సింగరేణి యాజమాన్యం 2కోట్ల ఎక్స్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.యూనియన్ ఉపాధ్యక్షులు గద్దల నారాయణ,భూపతి,జీవరత్నం,చంద్రమౌళి లు మాట్లాడుతు భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృత్తం కాకుండా పకడ్బందీగా రక్షణ చర్యలు తీసుకోవాలని,లేనియెడల కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

31న తేదీన ఉత్తీర్ణులకు బహుమతులు

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 30 (నినాదం న్యూస్) తొగుట వీర క్షత్రియ ఉద్యోగ సేవ సంఘం ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానం ఉంటుందని ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కార్యదర్శి మాదం శంకరయ్య మాదం చంద్రశేఖర్లు ఒక ప్రకటనల్లో తెలిపారు వనపర్తి జిల్లాలోని పదవ తరగతి ఇంటర్ రెండవ సంవత్సరం 2023 24 బ్యాచ్ కి చెందిన ఉత్తీర్ణత పొందిన వారికి మెమొంటోళ్లు సన్మాన కార్యక్రమం ఉంటుందని ప్రభుత్వ పాఠశాలలో చదివి మొదటి స్థానం సాధించిన వారికి టీవీ కె ఎస్ ఎస్ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని చౌడేశ్వరి శుక్రవారం దేవాలయంలో విద్యార్థులకు బహుమతులతో పాటు సన్మాన కార్యక్రమం ఉంటుందని ఇట్టి కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై జయప్రదం చేయాలని ఉదయం 10:30కు గంటలకు చేరుకోవాలని కోరారు.

ధర్మారంలో మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

ధర్మారం మే 30 (నినాదం న్యూస్) ధర్మారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో గురువారం రోజు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఐటి మరియు పరిశ్రమల శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జన్మదిన వేడుకలను, కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఒకరికొకరు స్వీట్లు తినిపించు కుంటూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగిరెడ్డి తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు బొల్లి స్వామి నాయకులు కాడే సూర్యనారాయణ దేవి జనార్ధన్ కొత్త నరసింహులు, పాలకుర్తి రాజేశం, చింతల జగన్మోహన్ రెడ్డి, పత్తిపాక ఎంపీటీసీ బద్దం అజయ్ పాల్ రెడ్డి, రూపుల నాయక్, బాలు నాయక్, ఏదుల్ల అంజయ్య, బద్దం నరసింహారెడ్డి అన్నెద నరసింహారెడ్డి, కోలా శ్రీనివాస్, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

మల్లాపూర్, మే 30 (నినాదం న్యూస్): టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాల మెరకు మల్లాపూర్ మండల కేంద్రం లో రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పేద మహిళలకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్న రెడ్డి, రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, టీపీసీసీ ఫిషేర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, జిల్లా కిసాన్ సెల్ ఉప అధ్యక్షులు దామెర రాజశేఖర్ రెడ్డి, జిల్లా మైనార్టీ కాంగ్రెస్ కార్యదర్శి యండి రఫీ, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి పోగుల నారాయణ, ఎంపీటీసీ మైస లక్ష్మి, మాజీ ఎంపీటీసీ అశోక్, యండి జాఫర్, ఇప్పపల్లి గణేష్, దండవేణి నర్సయ్య, మిట్టపెల్లి మహేష్, బద్దం సుధాకర్, గంధం రాజేషం, దామ రాజేష్,ప్రభాకర్, గోపిడి నరేష్, చొప్పరి రమేష్, దుబ్బాక రాజేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యన్.ఎస్.యు.ఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

ఎమ్మార్పీ రేట్ల కన్నా అధికంగా విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు..!

పాలేరు మే 30(నినాదం న్యూస్): ఎమ్మార్పీ రేట్ల కన్నా అధికంగా రేట్లకు విత్తనాలు ఎరువులు అమ్మితే సహించేది లేదని కూసుమంచి సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయ చంద్ర అన్నారు. సంబంధిత డీలర్లు రోజువారి స్టాకు వివరాలు రేట్ల పట్టికను ప్రదర్శించాలని ప్రతిరోజు విత్తనాలు అమ్మిన రిపోర్టును సమర్పించాలని రిజిస్టర్ ను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆయన డీలర్లను ఆదేశించారు. విత్తన వ్యాపారులందరూ చట్టానికి లోబడి వ్యాపారం చేయాలని రైతులకు ఇచ్చే బిల్లుల మీద వారి పూర్తి వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని లాట్ నెంబర్లు సరి చూడాలని రైతు వారిగా విత్తన విక్రయాలను రిజిస్టర్లో పొందుపరచాలని ఇటువంటి రిజిస్టర్ను ప్రతిరోజు తనిఖీ చేయటం జరుగుతుందని చెప్పారు. మండల పరిధిలోని నేలకొండపల్లి మంగాపురం తండా చెన్నారం పలు దుకాణాలను పరిశీలించి తనిఖీలు నిర్వహించారు. అనంతరం మంగాపురం తండా చెన్నారం గ్రామాలలో రైతులకు వానాకాలంలో విత్తనాలు కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు నకిలీ విత్తనాలు అరికట్టడానికి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్ విజయ చంద్ర మాట్లాడుతూ రైతులు లైసెన్స్ పొందిన అధికృత డీలర్స్ దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని రైతులు కొన్న విత్తనాలకు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని ఆ బిల్లులు మరియు విత్తన సంచులు పంట కోసే వరకు దాచుకొని ఉంచుకోవాలని ఆయన రైతులకు సూచించారు. అదేవిధంగా ఎవరైనా దళారులు ఊరిలోకి వచ్చి రాత్రిపూట విత్తనాలు అమ్ముటకు గ్రామాలలోకి వచ్చినట్లయితే వెంటనే వ్యవసాయ అధికారి లేదా పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. గుడ్డ సంచుల్లో అమ్మే విత్తనాలను మరియు లూజు గా అమ్మే విత్తనాలను కొనుగోలు చేయరాదని అన్నారు. రైతులు కనీసం 60 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాకుండా పత్తి విత్తనాలు విత్తరాదని అలా విత్తినట్లయితే ఒకవేళ వర్షం లేకపోయినట్లయితే మొలకశాతం తక్కుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దేశబోయిన అరుణకుమారి ఏ ఈ ఓలు శిరీష ఉదయ్ కిరణ్ తోపాటు రైతులు పాల్గొన్నారు.

రైతులకు సకాలంలో విత్తనాలు సరఫరా చెయ్యాలి: గోపిడి శ్రీనివాస్ రెడ్డి

మల్లాపూర్, మే 30 (నినాదం న్యూస్): కోరుట్ల నియోజకవర్గంలో రైతులందరికీ సకాలంలో విత్తనాలు ఎరువులు అందించకపోవడం వల్ల రైతులందరూ రోడ్ల మీదికి వచ్చి ధర్నా చేసే పరిస్థితి వచ్చిందని రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని నియోజకవర్గ రైతులకు జిలుగు జనము పెసర విత్తనాలు సరిపడా ఎరువులను అందుబాటులోకి తేవాలని అలాగే రైతుబంధు నిధులను జూన్ మొదటి వారంలో విడుదల చేయాలని మల్లాపూర్ బిజెపి నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. రైతుల సమస్యలు పరిష్కరించని యెడల రైతులు రోడ్లపై నిరసన చేసే పరిస్థితి వస్తుందని ప్రభుత్వం రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి, మండల ఉపాధ్యక్షులు లవంగ శివ, బీజేవైఎం మండల అధ్యక్షులు పందిరి నాగరాజు, మల్లాపూర్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు గజ్జి శీను, మండల కార్యవర్గ సభ్యులు మంగలి రాములు, బిజెపి సీనియర్ నాయకులు దబ్బా రాజారాం, పట్టణ అధ్యక్షులు సోమాశ్విని, బూత్ అధ్యక్షులు బద్దం హనుమాన్లు, ఎర్ర రాజు, జలపతి తదితరులు పాల్గొన్నారు

మహిళలు నిర్భయంగా షీ టీంకు ఫిర్యాదు చేయండి

అల్వాల్ మే 30 (నినాదం. న్యూస్): మహిళలు తమపై జరిగే వేధింపులను మౌనంగా భరించాల్సిన అవసరం ఇక లేదని, ఇప్పుడు టీజింగ్, బహిరంగ ప్రదేశాలలో మీపై వేధింపులను ఫిర్యాదు చేయవచ్చని అల్వాల్ షీ టీం పోలీసులు తెలిపారు. గురువారం అల్వాల్ పట్టణ పరిధిలో వారు మహిళలకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు తమపై జరిగే వేధింపులను మౌనంగా భరించాల్సిన అవసరం ఇక లేదని, ఇప్పుడు టీజింగ్, బహిరంగ ప్రదేశాలలో మీపై వేధింపులను 100 నంబర్ కు గాని, 9490617444 నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. హాక్ ఐ యాప్ ద్వారా కానీ, షీ టీం డాట్ సైబరాబాద్ ఎట్ ది రేట్ జిమెయిల్ డాట్ కాం. కు కానీ ఫిర్యాదు చేయగలరని అవగాహన కల్పించారు. బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతామని, చెయ్యి చెయ్యి కలిపి ఈ టీచింగ్ అరికడదామని, మీ రక్షణ మా బాధ్యత.. మీ భద్రత మా లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సిబ్బంది చంద్రమోహన్, వెంకటేష్, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

17 ఏళ్ల అపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మల్లాపూర్, మే 30 (నినాదం న్యూస్): మల్లాపూర్ మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-07 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు మల్లాపూర్ మండల కేంద్రంలో ఉన్న కేఎంఆర్ గార్డెన్లో గురువారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన పూర్వ విద్యార్థులకు ఘన సన్మానం నిర్వహించారు. మేమంటోళ్లు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మనపల్లి విష్ణు మేడి వినోద్ ముత్యాల రమేష్, రాజు, చారి, ముత్యాల రాజశేఖర్, బేతపు వినోద్, చింత మౌనిక తోట ఉమా అర్చన ఉమా నిరోష విద్యార్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు